


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

3-10 డిసెంబర్, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 41 | పేజీలు : 10


## నలుదిశలా నవ్యకాంతి...

# ఏయూఖ్యాతి విశ్వ వ్యాప్తి..!



- ఇంటిగ్రేటెడ్ ఎకో సిస్టం ఏర్పాటు
- ఏయూలో 12 ప్రగతి చోదక కేంద్రాలు
- విద్యార్థులను ఆవిష్కర్తలుగా నిలిపే ప్రయత్నం
- భవిష్యత్ పారిశ్రామిక వేత్తలను తయారు చేయడమే లక్ష్యం
- ఇంజినీరింగ్ విద్యార్థులు స్టార్టప్‌లపై దృష్టి పెట్టాలి
- ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

వార్త 6 లో

## ఏయూతో గరుడ లైటిక్స్ ఎంఓయూ

### ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించే దిశగా పరిశ్రమలతో అనుసంధానం

### ఏయూ వీసీ ఆచార్య పి.విజ.డి. ప్రసాదరెడ్డి



ఏయూ న్యూస్, డిసెంబర్: ఆంధ్రవిశ్వవిద్యాలయంతో గరుడ లైటిక్స్ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వైవిఎస్ మూర్తి ఆడిటోరియం వేదికగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద ప్రతాలను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, గరుడలైటిక్స్ సంస్థ నిర్వాహకులు డాక్టర్ వి.ఎస్.ఎస్ కిరణ్‌లు సంతకాలు చేసి

తరువాయి 7లో

## ఏయూను సందర్శించిన ఆస్ట్రేలియా ప్రతినిధి

### పరస్పర సహకారంపై వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి చర్చ



వార్త 3 లో

## ఏయూతో కలసి పనిచేసేందుకు ఐర్లండ్ యూనివర్శిటీ ప్రతినిధుల ఆసక్తి

### ఐర్లండ్ దేశ సెనేటర్ మాల్కం బైరన్‌తో ఏయూవీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చర్చలు

ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఐర్లాండ్ దేశ సెనేటర్ మాల్కం బైరన్‌తో కూడిన ప్రతినిధుల బృందం సందర్శించాచారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఏయూ అధికారులతో పాలక మండలి సమావేశ మందిరంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సెనేటర్ మాల్కం బైరన్



తరువాయి 2లో




# అంబేద్కర్‌ను తెలుసుకోవడం....ప్రజాస్వామ్య మూలాలను తెలుసుకోవడమే

### మరపురాని, మరువలేని వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహా దారు జూపూడి ప్రభాకర్



ఏయూ న్యూస్, డిసెంబర్ : అంబేద్కర్‌ను తెలుసుకోవడం అంటే ప్రజాస్వామ్య మూలాలను తెలుసుకోవడమేనని రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఏయూ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరపురాని, మరువలేని వ్యక్తిగా అంబేద్కర్ నిలుస్తారన్నారు. రాష్ట్రప్రభుత్వం అంబేద్కర్ ఆలోచనలను కార్యరూపంలో చూపుతోందన్నారు. అట్టడుగు వర్గాల సాధికారతకు కృషి చేస్తోందన్నారు. ప్రజాస్వామ్యానికి దర్పణంగా సమాజం నిలుస్తుందన్నారు. పాఠశాల స్థాయి నుంచి చిన్నారులకు అంబేద్కర్‌పై విస్తృత



అవగాహన కల్పించాలన్నారు. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ యువతను అంబేద్కర్ ఆలోచనలతో అనుసంధానం చేయడం అవసరమన్నారు. నేటితరం యువత నుంచి అంబేద్కర్ వాదులను తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ ఇండియా ఫౌండేషన్ పూర్వ సంచాలకులు దేవేంద్ర ప్రసాద్ ఆన్‌లైన్‌లో మాట్లాడుతూ విభిన్న రంగాలపై అంబేద్కర్ తనదైన ముద్రను వేసుకున్నారన్నారు. అంబేద్కర్ ఐడియాలజీని



విస్తృతంగా జనబాహుళ్యంలోనికి తీసుకురావాలని సూచించారు. న్యాయమూర్తి డి.రాములు మాట్లాడుతూ అంబేద్కర్ స్మారకార్థం గ్రంధాలయాలు, డిజిటల్ గ్రంధాలయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత ప్రిన్సిపాల్స్ ఆచార్య వి.విజయలక్ష్మి, టి.శోభశ్రీ, రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యులు బైపా అరుణ్ కుమార్, న్యాయవాదులు ఐ.ఎం అహ్మద్, బి.కృష్ణారావు, వి.చిన్నారావు, పరిశ్రమల నుంచి కె.సంజీవ రావు, ఓఆర్ఎం రావు, ఆచార్యులు ఐ.విజయబాబు, కె.వెంకట రావు, పి.రాజేష్ కుమార్, సామాజిక వేత్తలు ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి, ఎం .నిరుపమ, డాక్టర్ టి.శ్రీదేవి, ఎం.పాల్ భాస్కర్, ఎస్.సత్యవేణి తదితరులు ప్రసంగించారు. ఐపిఎస్ అధికారి సంజయ్ సదస్సులో పాల్గొన్నారు.






ఎం. సుబ్బారావు, బి.ఇ. ఎలక్ట్రికల్ ,
ఎండీ మెడూరి కెపాసిటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ,
హైదరాబాద్

# ఆంధ్రాయూనివర్శిటి లో చదవడం అదృష్టం

## ఎం. సుబ్బారావు, బి.ఇ. ఎలక్ట్రికల్ , ఎండీ మెడూరి కెపాసిటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ , హైదరాబాద్

**ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులను ఎంతో మంది మేధావులను ప్రపంచ వ్యాప్తంగా సమాజానికి పరిచయం చేసింది. అటువంటి ఆంధ్రా యూనివర్సిటీలో చదవడం ప్రతి ఒక్కరూ అదృష్టంగా భావిస్తారు. ఇక్కడ చదివని వారు ఎంతో మంది ఉన్నత ఉద్యోగాల్లోను రాజకీయ ప్రముఖులగాను, శాస్త్రవేత్తలు గాను, వ్యాపార వేత్తలుగాను, సామాజిక సేవకులుగాను పేరు ప్రఖ్యాతులు సంపాదించి మంచి ప్రతిభా వంతులుగా ఎదిగారు. అటువంటి వారిని ఏయూ లుక్స్ వారం వారం పరిచయం చేస్తుంది. ఈ వారం ఎలక్ట్రిల్ ఇంజినీరు ఎం. సుబ్బారావుకు గురించి....**

**ఏయూ న్యూస్,డిసెంబర్ :** ఎం. సుబ్బారావు ఆంధ్రవిశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో 1964-69లో ఐదేళ్ల కోర్సు చేసి, డిగ్రీ పొందారు. ఉద్యోగంపై ఆసక్తిలేని సుబ్బారారు ఒకరిదగ్గర పనిచేసే విధంగా కాకుండా తానే పది మంది ఉపాధికల్పించే విధాయంగా ఉండాలన్న ఆశయంతో హైదరాబాద్‌లో మేడూరు కెపాసిటర్స్ అనే పేరుతో ఒక వ్యాపార సంస్థను ప్రారంభించారు.

### కుటుంబ నేపథ్యం

మేడూరు సుబ్బారావు సతీమణి ఎం.ఎ ఎకనామిక్స్‌లో రిటైర్డ్ ఆంధ్రా బ్యాంకు ఆఫీసర్, కుమార్తె మేడూరు అరుణ ఎంబిఏ చేశారు. ఈమె క్రీడాకారిణి, కొరియాలో జరిగిన ఇంటర్‌నేషనల్ తైక్వాండో పోటీల్లో యు.ఎస్.ఎ నుంచి ప్రాతినిధ్యం వహించి బంగారు పతకం సాధించారు. అల్లుడు ఎంసీఎం సాఫ్ట్ వేర్ ఇంజినీర్, కుమారుడు మేడూరు ఆనంద్ బీటెక్ ఎంబీఏ ఇంగ్లాండ్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, కోడలు ప్రత్యూష బిటెక్ ట్రిపుల్ ఐటీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఇంకా గ్రాండ్ డాటర్స్ శివాని, శిరి, శియ స్మార్ట్ ఫేమిలీ. ఈ కుటుంబంలో అందరూ ఉన్నత విద్యలో రాణించి, మంచి ఉద్యోగాల్లో స్థిరపడడానికి కారణం నేను ఆంధ్రా యూనివర్సిటీలో చదవులో పట్టాపొందడమే కారణం.

### మేడూరు కెపాసిటర్స్ ఏర్పాటు

హైదరాబాద్‌లో 1972లో మేడూరు కెపాసిటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున కంపెనీ స్థాపించాను. సింగిల్ ఫేజ్ మోటార్ల కోసం ఫ్యాన్‌ల స్టార్టింగ్, రన్నింగ్ కెపాసిటర్‌లు, పవర్ ఫేక్టర్స్ కరెక్షన్ వంటి వివిధ రకాల అప్లికేషన్ కోసం పేపర్ అల్యూమినియం, కోయిల్ కెపాసిటర్‌లు ట్యూబ్‌లైట్‌లు, ఎంవి. లేంప్ పిటింగ్ ఉత్పత్తిలో మంచి అగ్రస్థానం సాధించారు.దీనిలో భాగంగా ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఉషా ఫ్యాన్‌లు, తయారీ దారులతోనూ, ర్యాలీ ఇంగస్ట్రీస్ లిమిటెడ్, ఓరియంట్ ఇండస్ట్రీస్, క్రాంప్టన్ గ్రీవ్స్, అల్మోనార్డ్ ఇండస్ట్రీస్, బజాజ్ ఎలక్ట్రికల్, హిందుస్తాన్ టెలి ప్రింటర్స్‌తో ఒప్పందాలు కుదర్చుకొని, వారికి సమయానికి మెటీరియల్ అందజేస్తూ మంచి కస్టమర్‌గా పేరు సంపాదించుకున్నారు. పవర్ ఫేక్టర్స్ అప్లికేషన్ ప్లాస్టిక్ ఫిలిం, కెపాసిటర్లను 1979లో కొత్త టెక్నాలజీని పరిచయం చేశారు. ఎపీఎస్ఇబీ, ఆర్ఎస్ఈబీ ఎలక్ట్రిసిటీ బోర్డులకు సరఫరా చేసి, భారతదేశంలో మొదటి తయారీ దారుడిగా గుర్తింపు సాధించారు. ఆటోమెటిక్స్ స్విచ్ కెపాసిటర్స్, తయారు చేయడంలో మంచి నైపుణ్యం కలిగి ఉన్న సంస్థగా గుర్తింపు పొందారు. ట్రాన్స్ ఫార్మర్స్ స్ట్రక్చర్లలో ఇనిస్టలేషన్‌తో సహా ఏపీఎస్ఈబీ, ఎంపీఈబీకి సరఫరా చేస్తున్నారు. కెపాసిటర్ మార్జిన్లను దేశ వ్యాప్తంగా వివిధ విద్యుత్ వినియోగదారులకు సరఫరా చేస్తున్నారు. పీఎఫ్‌ను మెరుగు పరచడం ద్వారా పవర్ బిల్లులు గణనీయంగా తగ్గించుకో వచ్చని హెచ్‌టీ అండ్ ఎల్‌టీ కోసం ఇంధన సంరక్షణ కోసం కన్సల్టీ సేవలు కూడా నిర్వహిస్తున్నారు. ఎల్‌పీజీ సిలండర్ల పై జింక్ మెటలైజేషన్ వంటి సేవలు హైదరాబాద్‌లోని ఎల్‌పిజి సిలెండర్, మేన్యుఫేక్చరింగ్ కంపెనీగా ఇతర సిరామిక్ ఉత్పత్తులను ఇసిఐఎల్‌కి విస్తరించారు. సుమారు 32 సంవత్సరాలపాటు, ఉత్పత్తులపై క్వాలిటీ హాల్‌మార్క్‌ను ఐఎస్ఐ మార్కు పొందారు. కాగా 2005లో మాక్స్ ఆగ్రో ఫర్మ్ స్థాపించి, 2 లక్షల యూకలిప్టస్ ప్లాంటేషన్,

### అవార్డులు

1983లో భారత ఉపరాష్ట్రపతి హిదయతుల్లా నుంచి మొదటితరం వ్యాపార వేత్తగా ప్రశంసా పత్రం పొందారు. భారత దేశంలో మొదటి సారిగా మెటలైజ్డ్ పాలీ-ప్రొఫైలింగ్ ఫిల్మ్ కెపాసిటర్‌లను పరిచయం చేసినందుకు గాను భారత రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ నుంచి 1984 ఉద్యోగ రత్న అవార్డు అందుకున్నారు.

### ఏయూతో అనుబంధం

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ 5 ఏళ్ల కోర్సు చేశాను. ఇంజిరీరింగ్ హాస్టల్ బ్లాక్ 1,2లో కూడా ఉండేవాడిని. అప్పట్లో సింగిల్ రూమ్‌లు కేటాయించే వారు. తరగతుల్లో మంచి బోధన ఉండేది. డాక్టర్ పి.వి.రత్నం మాస్టారు. ఎంతగానో ప్రోత్సహించే వారు. అయన అంటే ఎంతో గౌరవం. ప్రొఫెసర్ వీరనాసి సీతారాం, ప్రొఫెసర్ గోంవిందరావు, ఎంతో సహకారం అందించే వారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం గురించి

ఆంధ్ర విశ్వవిద్యాలం విద్యార్తులు ఉద్యోగాలకోసం ఎదురు చూడకుండా సొంతంగా కంపెనీలు ఏర్పాటు చేసుకోవాలి. అప్పుడే ఉన్నత స్థానాలు అధిరోహించొచ్చు. నేను కూడా ఉద్యోగం గురించి ఎదురు చూడకుడా కంపెనీ ఏర్పాటు చేసుకొని ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలను అధిరోహించారు. ప్రస్తుతం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఇంజినీరింగ్ విద్యార్థులకు స్టార్టప్‌లపై ప్రోత్సాహం కల్పిస్తూ విద్యార్థులకు మార్గ మార్గదర్శకమవుతున్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్‌కు అభినందనలు

# ఏయూతో కలసి పనిచేసేందుకు ఐర్లండ్ యూనివర్సిటీ ప్రతినిధులు ఆసక్తి

▶▶ మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ విద్యా రంగంలో పెట్టుబడులు మంచి ఫలితాలను ఇస్తాయన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడానికి ఏయూ చేస్తున్న కృషిని అభినందించారు. ఏయూతో కలసి పనిచేయడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. చారిత్రక ప్రాధాన్యత, ప్రాముఖ్యత కలగిన ఏయూతో విభిన్న అంశాలలో కలసి పనిచేస్తామన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్న విధానాలను వివరించారు. నూతన విద్య విధానాన్ని అమలు చేస్తూ ఇంటర్న్‌షిప్ మిళితం చేస్తూ విద్యను అందించడం జరుగుతోందన్నారు. ఏయూలో అమెరికన్ కార్నర్, జపనీస్ సెంటర్‌లు ఇప్పటికే సేవలు అందిస్తున్నా యని,ఐర్యాండ్ సెంటర్ నెలకొల్పాలని ఆహ్వానించారు. స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగాలను ప్రోత్సహిస్తున్నా మన్నారు. బ్లెండెడ్ విధానంలో విద్యను అదించడం జరుగుతోందన్నారు. భవిష్యత్తులో ఆన్‌లైన్ విద్య విప్లవాత్మక మార్పులను తీసుకువస్తుందన్నారు.అమెరికా, యుకె, ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయాలతో కలసి పనిచేస్తు న్నామాన్నరు. భవిష్యత్తులో ఐర్లాండ్ విశ్వవిద్యాల యాలతో సంయుక్తంగా కోర్సుల నిర్వహణ, పరిశోధన రంగాలలో పనిచేస్తామని వీసీ తెలిపారు. స్టార్టప్ రంగంలో అవసరమైన మార్గదర్శకం, తోడ్పాటును అందిస్తామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఎస్.కె భట్టి, ఐర్లాండ్ ప్రతినిధి డేవిడ్ ఫాలెన్, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏయూ తరపున ఐర్లాండ్ సెనేటర్‌ను సత్కరించారు.







# ఉజ్వల్‌కుమార్‌కు గవర్నర్ అభినందన



ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ ఏయూ-రక్షణ రంగాల ఉద్యోగుల కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్‌ను రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ అభినందించారు. విశ్రాంత సైనిక ఉద్యోగుల సంక్షేమానికి చేస్తున్న కృషిని గుర్తిస్తూ గవర్నర్ విజయవాడలో సైనిక సంక్షేమశాఖ నిర్వహించిన కార్యక్రమంలో ప్రశంసాపత్రంతో అభినందించారు.

## ఆంధ్రా యూనివర్సిటీ లా కాలేజి పూర్వ ప్రిన్సిపాల్ స్వర్గీయ జగన్ మోహన్‌రావునకు ఘన నివాళి



ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రయూనివర్సిటీ లా కళాశాల మాజీ ప్రిన్సిపాల ఆర్. జగన్‌మోహన్‌రావు సంతాప సభ లాకళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జగన్మోహన్‌రావు చిత్రపటానికి పూలదండలు వేసినివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ జగన్మోహనరావు 1990 నుండి 93 వరకు మూడుసంవత్సరాలు లాకళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసి అనేకమైన మార్పులను తీసుకువచ్చాన్నారు. అలాగే విద్యార్థుల శ్రేయస్సుకు నిరంతరం పాటుపడుతూ, సిబ్బంది సంక్షేమంకోసం నిరంతరం తపించేవారని పేర్కొన్నారు, ఆయన దగ్గర చదువుకున్న చాలామంది ప్రస్తుతం ప్రిన్సిపాల్స్‌గా ఉన్నతమైనపదవుల లోఉన్నారని ఆయ నసేవలను కొనియాడారు. ఆయనలేకపోవడం యూనివర్సిటీ లాకలాశాలకు తీరనిలోటు అని ఈసందర్భంగా ఆమె ఆవేదనవ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో జగన్మోహన్‌రావుతో పాటు పనిచేసిన మాజీప్రిన్సిపాల్ ప్రెఫెసర్ లక్ష్మీనాథ్, మాట్లాడుతూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని, అనుభవాలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్లు రాజ్యలక్ష్మి, కెసీతామాణిక్యం, ఎల్వీకే ప్రసాద్, రాఘవయ్య, పల్లవితో పాటు కళాశాలసిబ్బంది విద్యార్థులు, స్కాలర్సు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఏయూను సందర్శించిన ఆస్ట్రేలియా ప్రతినిధి

### పలు అంశాలపై వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డితో చర్చ

ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఆస్ట్రేలియా ప్రభుత్వ అస్ట్రేలియన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమీషన్ ట్రేడ్-ఇన్వెస్ట్‌మెంట్ డైరెక్టర్ (సౌత్ ఏషియా) కె.సంతోష్ గురువారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి సమక్షంలో ఏయూ అధికారులతో సమావేశమయ్యారు. ఆస్ట్రేలియాతో సంయుక్తంగా కలసి పనిచేయడం, పరస్పర సహకారం తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఏయూ తరపున సంతోష్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఐపిఆర్ చెయిర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం, అంబేద్కర్ చైర్ డాక్టర్ ఎం.జేమ్స్ స్టీఫెన్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదిరతులు పాల్గొన్నారు.



# ఈ వారం డాక్టరేట్లు

## ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో లహరికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో వెంకట పంకజ లహరి కి ఏయూ డాక్టరేట్ లభించింది. డాక్టర్ కె. రమాసుధ, పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను లహరికి డాక్టరేట్ ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.బి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

## కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగంలో పద్మజకు డాక్టరేట్




**ఏయూ న్యూస్, డిసెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగంలో పీలా పద్మజా నాయుడుకి డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ ఎం. శారదాదేవి(రీసెర్చ్ డైరెక్టర్), ప్రొఫెసర్ ఎన్. కిశోషర్ బాబు పర్యవేక్షణలో పద్మజా నాయుడు చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్‌లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో పద్మజానాయుడికి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

## సంగీతం, నృత్య విభాగంలో విజయవేణికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, డిసెంబర్ :** సంగీతం, నృత్య విభాగంలో విజయవేణికి డాక్టరేట్

ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సంగీతం, నృత్య విభాగంలో గెస్ట్ ఫాకల్టీ విజయవేణికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం(హైదరాబాద్) నుండి డాక్టరేట్ లభించింది. ఆచార్య అలేఖ్య పుంజాల పర్యవేక్షోణలో చేసిన పరిశోధనకు గాను విజయవేణికి డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి విజయవేణిని అభినందించారు.

## బోటనీ విభాగంలో శ్యామలకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం బోటనీ విభాగంలో తాసుపల్లి శ్యామలకు డాక్టరేట్ లభించింది. ఆచర్య ఎస్.వి. పడాల్ పర్యవేక్షణలో శ్యామల చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో శ్యామలకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

## జియో ఇంజినీరింగ్ విభాగంలో శ్రీదేవికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం జియో ఇంజినీరింగ్ విభాగంలో తాళ్లూరి శ్రీదేవికి డాక్టరేట్ లభించింది. ఆచర్య ఎన్. ఆదిశేషు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను శ్రీదేవికి డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో తాళ్లూరి శ్రీదేవికి పీహెచ్‌డి ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## మెరైన్ ఇంజినీరింగ్‌లో మల్లేశ్వరరావుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, డిసెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం మెరైన్ ఇంజినీరింగ్‌లో బత్తిన మల్లేశ్వరరావుకు డాక్టరేట్ లభించింది. ఆచార్య వి.వి.ఎస్ ప్రసాదర్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను మల్లేశ్వరరావు డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో మల్లేశ్వరరావుకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

# రూ.250 కోట్లు విలువైన భూమిఏయూ ఆధీనంలోకి

## సర్వత్రా పూర్వ విద్యార్థులు స్వయంగా కలిసి అభినందనలు

60 ఏళ్లుగా ఆక్రమణలలో ఉన్న ఏయూ భూములు | త్రీ టౌన్ పోలీసు స్టేషన్ నుండి పోలమాంబ ఆలయం వరకూ 2.8 ఎకరాల ల్యాండ్ బ్యాంక్ స్వాధీనం | సరిహద్దులు నిర్ణయించి ప్రహారీ నిర్మాణంతో ఆక్రమణలకు చెక్ | వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చొరవతో ఏయూ భూములు ఆధీనం

**ఏయూన్యూస్, డిసెంబర్ :** అన్యాక్రాంతమైన భూములను ఆంధ్రా యూనివర్సిటీ తిరిగి స్వాధీనం చేసుకుంది. ఆ భూముల్లో నిర్మించిన దుకాణాలను తొలగించి, కబ్జా చేసిన ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకుంది. ఏయూ స్థలం ప్రహారీ గోడను పగుల తీసి ఆక్రమించి షెడ్లు నిర్మించిన వారి వద్ద ఆ స్థలానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవు. చాలా కాలంగా ఆక్రమణలకు గురైన విలువైన ఏయూ భూములు స్వాధీనం చేసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏయూ పూర్వ విద్యార్థులు, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఆచార్యులు నగర పౌరులు దీనిని స్వాగతిస్తున్నారు.విశాఖ ఆంధ్రా యూనివర్సిటీ పాత సీబీఐ జంక్షన్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ సువిశాలమైన భూమి ఉంది. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ రహదారికి ఆనుకొని ఉన్న విలువైన స్థలాన్ని కొందరు ఆక్రమించి అనధికారంగా దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. కారుషెడ్లు, వివిధ దుకాణాలు, టీ పాయింట్లు, టిఫిన్ సెంటర్లు నిర్వహిస్తూ అద్దెలు వసూలు చేసుకుంటున్నారు. గతంలో ఇక్కడ విచ్చల విడిగా ఆక్రమించుకొని ఇటువంటి వ్యవహారలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఏయూ అధికారులు మరో సారి జీవీఎంసీకి ఫిర్యాదు చేయడంతో అక్రమ నిర్మాణాలను అక్టోబర్ 31న తొలగించారు. పెద వాల్తేరు పోలమాంబ ఆలయానికి ఆనుకొని ఏయూకు 2.8 ఎకరాలు భూమి ఉంది. 1941లోనే దీనిని నిర్ణీత రుసుము చెల్లించి కొనుగోలు చేసింది. కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం అప్పటి నుంచి ఆభూమి ఏయూ స్వాధీనంలోనే ఉంది. టౌన్ సర్వే రిజిస్టర్ ప్రకారం ఈ భూములు ఏయూకు చెందినవేనని 1989 నాటి అడంగల్ కాపీలు ఏయూ వద్ద ఉన్నాయి.1992లో ఈ స్థలాన్ని ఆక్రమించు కోవడానికి ప్రయత్నించిన కొందరు కోర్టుకు వెళ్లగా స్పెషల్ కోర్టు ఏయూకు అను కూలంగా తీర్పు ఇచ్చిం ది. 1993 ఫిబ్రవరి 16న తహసీ ల్దార్ స్వయంగా ఇక్కడ ఉన్న తాటాకు ఇళ్లను తొలగించారు. ఆక్రమణదారులైన కుందం అప్పారావుతో పాటు, మరో 13 మంది నుంచి భూమిని స్వాధీనం చేసుకొని ఖాళీ స్థలాన్ని ఏయూకు అప్పగించారు. దీనిపై ఏయూకు సర్వహక్కులు ఉన్నాయంటూ తహసీల్దార్ ఏయూకు లిఖిత పూర్వకంగా ఉత్తర్వులు ఇచ్చారు.పెట్రోలు బంక్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ రహదారి విస్తరణకు ఏయూకు చెందిన ఈ స్థలం నుంచే కొంత భూమిని జీవీఎంసీకి అప్పగించింది. దీనికి పరిహారంగా ఏయూకు జీవీఎంసీ ప్రత్యామ్నాయ భూమిని సైతం ఇచ్చింది. అందులోనే ఏయూ అంతర్జాతీయ విద్యార్థినులకు హాస్టల్ సముదాయాన్ని నిర్మించింది.



### ఏయూ భూములు వెనక్కితీసుకోవడం ప్రశంసనీయం



ఆంధ్రవిశ్వవిద్యాలయం భూములు వెనక్కి తీసుకు రావడం మంచి ఎచీవ్ మెంట్ ఏయూ వీసీ ఆచార్య పి.వి.డి.డి. ప్రసాదరెడ్డి వారు సహాసోపేతమైన చర్యలు తీసుకున్నారు. అలాగే ఏయూ భూములు ఆక్రమించి ఇళ్లుకట్టుకోవడం షాపింగ్ లు ఏర్పాటు చేయడం చాలా తప్పు, వర్సిటికి రాను రాను స్థలం చాలా అవసరం ఉంటుంది. భవనాలు నిర్మించాల్సిఉంటుది.

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎన్నడూలేని అభివృద్ధి కళ్లకు కన్పిస్తుంది. వర్సిటిలో విద్యార్థులను స్టార్టప్స్ పై దృష్టి పెట్టే విధంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. డిపార్ట్ మెంట్‌లో ఇంకు బేషన్ సెంటర్ ఏర్పాటు చేసారు. అలాగే వర్సిటి లో మంచి అభివృద్ధి జరుగుతుంది. జాబ్ ఓరియంటేషన్ కార్యక్రమాలు రూపుదిద్దుతున్నారు.

–ప్రొఫెసర్ ఎన్. సాంభశివరావు
ఏయూ పూర్వ విద్యార్థి,

### వర్సిటికి స్థలాలు అవసరం



ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆక్రమిత భూములు వెనక్కి తీసుకోవడం మంచి నిర్ణయం వర్సిటి వర్శిటికి భూములు చాలా అవసరం రాబోయే రోజుల్లో భూములు అవసరం భవన సముదాయాలు నెలకోల్పాల్సి ఉంటుంది. వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వర్సిటి భూములు వెనక్కి రప్పించడం గుడ్ ఎచీవ్ మెంట్, వర్సిటిప్రసుత్తం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి గారు విద్యార్థులకు స్టార్టప్స్, ఇంకు బేషన్ సెంటర్లును ప్రోత్సాహం కల్పిస్తున్నారు. విద్యార్థులు వాటిని వినియోగించుకోవాల్సి ఉంటుంది. స్టార్టప్స్‌కి భవన సముదాయాలు కావల్సి ఉంటుంది.

–ఎం.సుబ్బారావు బి.ఇ. ఎలక్ట్రానిక్స్
ఏయూ పూర్వ విద్యార్థి

### ఏయూ ఆస్తులు కాపాడడం మంచి నిర్ణయం



ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆస్తులుగా కాపాడడం మంచి నిర్ణయం సోంత ఆస్తిని కాపాడినట్లు ఏయూలో ఏ అధికారియైనా ఏయూ ఆస్తులు కాపాడాల్సిఉంది. కానీ ఎవరూ పట్టించుకోలేదు. వీసీ ఆచార్య పస్రాదరెడ్డి గారు వర్సిటి ఆస్తులు రక్షించి వెనక్కి రప్పించడం మంచి నిర్ణయం, చాలా మంది వర్శిటి అదికార్లు వచ్చారు. కానీ ఇంత సమయస్ఫూర్తితో ఏయూ ఆస్తులు కాపాడలేక పోయారు. వర్సిటి స్థలాలు రాబోయే రోజుల్లో విద్యార్థులు సరిపడా భవన నిర్మాణాలు చేయాల్సి ఉంటుంది. కబ్జా జరిగితే మనకెందుకులే అను వూరుకోకుండా వర్సిటి ఆస్తులు సంరక్షించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి అభినందనలు.

జి. రాజగోపాల్ రెడ్డి ఎంబిఎ
ఏయూ పూర్వ విద్యార్థి

### సహాసోపేతమైన నిర్ణయం



ఆంధ్రా యూనివర్శిటి అభివృద్ధి పథంలో పయనిస్తుంది అంటే ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి కృషి,ఎంతో ఉంది. వివిధ ప్రాజెక్టులు తీసుకురావడం తోపాటు వర్సిటి భూములు పరిరక్షించిన ఘనత వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికే దక్కుతుంది. తన శైలిలో ప్రగతి బాటను పట్టించారు. ఆంధ్రాయూనివర్శి టిని అందంగా తీర్చిదిద్దుతున్నారు. ఇటీవల పోలమాంబ గుడి వద్ద విద్యా హాస్టల్ సమీపంలో ఏయూ స్థలాలు ను చాలా మంది వ్యక్తులు ఆక్రమించారు. ఈ స్థలాలను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో వర్సిటి స్థలాలు ఆక్రమణ దారుల నుంచి వర్సిటికి స్థలాలు తీసుకు రావడం మంచి పరిణామం, చేసారు. ఏయూ వీసీ ప్రసాద రెడ్డి వారికి అభినందనలు

–డాక్టర్ జి. వీర్రాజు,
హెడ్ పొలిటికల్ సైన్స్
ఆంధ్రాయూనివర్శిటి విశాఖపట్నం

### వర్సిటీ అభివృద్ధి ప్రశంసనీయం



ఆంధ్రా యూనివర్సిటి అభివృద్ధి పథంలో పయనిస్తుంది. వివిధ స్టార్టప్ లు, స్కిల్స్ ట్రైనింగ్ అందిస్తూ, వర్సిటీ అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తున్న వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. పస్రాధరెడ్డి వారికి అభినందనలు ఇటీవల సహాసోపే తమైన నిర్ణయం తీసుకుని వర్శిటికి ఎంతో మేలు చేసారు. పూర్వ విద్యార్థులు తామంతా ఇటీవల కలిసి వర్సిటి అభివృద్ధిపై వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వారికి అభినందనలు తెలిపాం.

–అషేదుల్లా అసది
ఏయూ పూర్వ విద్యార్థి

### స్థలాలు వర్సిటికి తేవడం సాహసోపేతమైనది



ఆంధ్రవిశ్వవిద్యాలయం భూముల పరిరక్షణ లో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి గారు తీసుకున్న నిర్ణయం ఎంతో కీలకమైంది.ఆక్రమణ దారులనుంచి 250 కోట్లు విలువ చేసే స్థలం కాపాడి, ఏయూ అదీనంలోకి తెచ్చారు.వర్శిటిలో స్టార్టప్‌లు, ఇంకుబేషన్ సెంటర్లు ఏర్పాటుతోపాటు వివిధ భవన సముధాయాన్ని నిర్మాణాలు చేస్తున్నారు. వర్సిటి పర్యావరణ పరిరక్షణకు ఎంతో తోడ్పాటు చేస్తున్నారు. వర్సిటిని ర్యాంకింగ్ లోకి ఇటీవల తీసుకువచ్చారు. వివిధ ప్రాజెక్టులు,తోపాటు దేశ విదేశాలకు చెందిన ప్రముఖ సంస్థలుతో ఎం.ఓ.యూలు చేసి వర్సిటికి అభివృద్ధికి వీసీ కృషి చేస్తున్నారు.

గంట్ల శ్రీనుబాబు,
వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు
ఏయూ పూర్వ విద్యార్థి,ఎ.ఎంస్సీ సైకాలజీ

భారత రాజ్యాంగ రూపశిల్పి

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## ఏయూలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

### నివాళులర్పించిన ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి, రెక్టార్, రిజిస్ట్రార్ అధికారులు



ఏయూ న్యూస్, డిసెంబర్ : భారత రాజ్యాంగ రూపశిల్పిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలుస్తారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఏయూ పరిపాలనా భవనం వద్ద, ఏయూ న్యాయ కళాశాల వద్దనున్న అంబేద్కర్ విగ్రహాలకు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచానికే అంబేద్కర్ రోల్ మోడల్గా నిలుస్తారన్నారు. న్యాయవాదిగా, రచయితగా, వక్తగా, సామాజిక వేత్తగా విభిన్న నైపుణ్యాలను ఆయన కలిగి ఉన్నారన్నారు.అంబేద్కర్ను నేటి సాంకేతిక యుగంలో పయనిస్తున్న యువతకు చేరువ చేసే విధంగా కార్యక్రమాలను సైతం చేపడుతున్నా మన్నారు. ఇటీవల అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం యువతకు ఎంతగానో చేరువయ్యిందన్నారు. ఈ తరహా కార్యక్రమాలను ఇతర విశ్వవిద్యాల యాలు నిర్వహించడానికి సిద్ధమవుతు న్నాయన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ భవిష్యత్ తరం అంబేద్కర్ మార్గంలో నడవాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఆయన తన మేధస్సుతో గుర్తింపును పొందా రన్నారు. దేశానికి ఎనలేని సేవలు అంబేద్కర్ అందించా రన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య వి.విజయలక్ష్మి, వై.రాజేంద్ర ప్రసాద్,ఎస్.కె భట్టి, టి.శోభశ్రీ, పాలక మండలి సభ్యులు కృష్ణ మంజరి పవార్, డీన్లు ఆచార్య ఎన్.సత్య నారాయణ, టి.షారోన్ రాజు, పి.అర్జున్, వి.సిద్దయ్య, బి.ముని స్వామి, పి.వెంకటేశ్వర్లు, ఎన్.విజయమోహన్, ఎన్.ఏ.డి పాల్, జి.సుధాకర్ ఆచార్యులు, పరిశోధకులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





## అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

### ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు ఆచార్య కె.రామ మోహన రావు



ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల అనుబంధ కళాశాలలు అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రగతి సాధించాలని రాష్ట్ర ఉన్నత విద్యమండలి ఉపాధ్యక్షులు ఆచార్య కె.రామ మోహన రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ సెనేట్ మందిరంలో ఉన్నత విద్య మండలి, ఏయూ సంయుక్తంగా 'లీవరేజింగ్ లింక్డిన్ టు డెవలప్ ఏ కెరియర్ ఆఫ్ చాయిస్' సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ విద్య విపణిలో మనకంటూ ఒక ప్రత్యేకతను, గుర్తింపు సాధించాల్సిన అసవరంఉందన్నారు. సాంకేతికంగా పరిణితి సాధిస్తున్న తరుణంలో దీనిని ఉపయుక్తంగా నిలుపుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. నిరంతరం జ్ఞానాన్ని పెంపొందించుకోవడం, మన నైపుణ్యాలను ఉపయుక్తమైన ఉపాధి అవకాశాలను అందుకుకోవడానికి లిక్డిన్ ఒక ప్రభావంతమైన సాధనంగా నిలుస్తున్న విధానం వివరించారు. ప్రిన్సిపాల్స్ దీనిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థుల్లో సైతం దీని ప్రాధాన్యత వివరించాలని సూచించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, లింక్డిన్ లెర్నింగ్ సిఎస్ఎం దీప్ రస్తోగి,అభిషేక్ కోష్లి, ఉన్నత విద్యమండలి అకడమిక్ ఆఫీసర్ శ్రీరంగం మేథ్యూ తదితరులు ప్రసంగించారు. అనంతరం లింక్డిన్ ప్రతినిధులు ప్రిన్సిపాల్స్కు అవగాహన కల్పించారు.

ఏయూ సంపూర్ణ సమాచారం కోసం చదవండి
ఏయూ లుక్స్
aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

## ఏయూలో ఘనంగా కట్టమంచి రామలింగారెడ్డి జయంతి వేడుకలు

### పూలమాల వేసి నివాళులర్పించిన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి



ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం కట్టమంచి రామలింగారెడ్డి జయంతి వేడుకలు డిసెంబర్ 10న ఘనంగా నిర్వహించారు. ఏయూ పరిపాలన భవనం వద్ద ఉన్న కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహానికి రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. ఎంతో దార్శినీకంగా ఏయూను మల్టి డిసిప్లినరీ విశ్వ విద్యాలయంగా తీర్చి దిద్దారన్నారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు, ఆచార్య విజయలక్ష్మి, ఆచార్య ఎస్.కె. బట్టి, ఆచార్య టి. శోభశ్రీ, ఆచార్య కె. విశ్వేశ్వరరావు, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఎం. జేమ్స్ స్టీఫెన్స్, పాలక మండలి సభ్యులు డాక్టర్ కృష్ణమంజరి పవార్, సీడీసీ డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, ఎడ్యుకేషన్ హెడ్ ఆచార్య టి. షారోన్రాజు, ఆచార్య కె. బసవయ్య, డాక్టర్ హరనాథ్, డాక్టర్ రాజమాణిక్యం, భాస్కరరెడ్డి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఏయూను ఐర్లండ్ యూనివర్సిటీపై అవగాహన

### సదస్సు ప్రారంభించిన ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య హేమచంద్రా రెడ్డి

ఏయూ న్యూస్, డిసెంబర్ : భారతీయ విద్యార్థులకు ఐర్లండ్లో విద్య ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఏయూ టిఎల్ఎన్ సభా మందిరంలో ఐ-20 ఫీవర్ సంస్థ ఏయూ సంయుక్త ఆధ్వర్యంలో నార్వహించిన అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డ ప్రారంభించారు. అనంతరం సదస్సులో పాల్గొన్న ఐర్లండ్, అమెరికా, ఫ్రాన్స్ దేశాలకు చెందిన 14 విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో మాట్లాడారు. ఐర్లండ్ విశ్వవిద్యాలయం అందిస్తున్న కోర్సు ఫీజుల వివరాలు విశ్వవిద్యాలయాల ప్రాముఖ్యత తదితర అంశాలను ఆసక్తిగా అడిగి తెలసుకున్నారు. ప్రముఖ విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాలు చేసుకొనే దిశగా పనిచేయాలని, ఏయూ అధికారులకు సూచనలు చేశారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. గ్రాస్ ఎన్రోల్మెంట్, రేషియోను





పెంచడం, ఉన్నత విద్యలో పురుషులతో సమానంగా స్త్రీలు వచ్చే విధంగా అవసరమైన చర్య తీసుకుంటున్నట్లఉ వివరించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం విభిన్న నూతన కోర్సులను అందించడం, స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగాలలో ముందుండి రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డ మాట్లాడుతూ ఏయూలో అమెరికన్, జపాన్ కార్నర్ తరహాలో ఐర్లండ్ కార్నర్ను ఏర్పాటు చేయాలని ఆహ్వానించామన్నారు. విద్య పరిశోధన రంగాలలో ఐర్లాండ్ విశ్వవిద్యాలయాలతో కలసి పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు, ఆచార్య ఎస్.కె బట్టి, ఆచార్య టి. శోభశ్రీ, ఐర్లాండ్ ప్రతినిధి డేవిడ్ ఫాలెన్, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఐ-20 ఫీవర్ సంస్థ విశాఖ బ్రాంచ్ మేనేజర్ ఎం.సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నలుదిశలా నవ్యకాంతి...

# ఏయూఖ్యాతి విశ్వ వ్యాప్తి..!

**ఇంటిగ్రేటెడ్ ఎకో సిస్టం ఏర్పాటు**

**ఏయూలో 12 ప్రగతి చోదక కేంద్రాలు**

**విద్యార్థులను ఆవిష్కర్తలుగా నిలిపే ప్రయత్నం**

**భవిష్యత్ పారిశ్రామిక వేత్తలను తయారు చేయడమే లక్ష్యం**

**ఇంజినీరింగ్ విద్యార్థులు స్టార్టప్‌లపై దృష్టి పెట్టాలి**

**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**











ఏయూ న్యూస్, డిసెంబర్ : విశ్వ విద్యాలయాలు జ్ఞాన కేంద్రాలు. నూతన పరిశోధనలు, ఆవిష్కరణలకు ఇవి స్థానం కల్పించే వేదికలు. ఇంతటి ప్రత్యేకత కలిగి విశ్వవిద్యాలయాలలో పేరెన్నికగన్నది ఆంధ్ర విశ్వ విద్యాలయం. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, ఆవిష్కర్తలను తీర్చి దిద్దే ఇంటిగ్రేటెడ్ ఎకో సిస్టం ఏర్పాటు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పూర్తి కావస్తోంది. ఆంధ్ర విశ్వ విద్యాలయం శరవేగంగా ప్రగతిని సాధిస్తోంది. ఒకటి, రెండు కాదు ఏకంగా 12 మెగా ప్రాజెక్టులు ఏర్పాటు అవుతున్నాయి. ఏయూ దశ దిశలను మార్చేసే విధంగా ఇవి నిలుస్తాయనడంలో సందేహం లేదు. వీటిలో కొన్ని ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించగా, మరికొన్ని రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో పనులు ప్రారంభించే అవకాశం ఉంది. ఇవన్నీ ప్రారంభం అయితే ఏయూ 24 గంటలు పనిచేసే మేధో పరిశ్రమగా మారనుంది. గత మూడు సంవత్సరాలుగా వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి కృషికి ఫలితంగా ఇవి త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధమవుతూ సగర్వంగా ఏయూ కిరీటంలో కలికి తురాయిలుగా నిలవనున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశించినట్లుగా యువతను ఉపాధి కోసం ఎదురు చూసే స్థాయి నుంచి ఉపాధి కల్పించే స్థాయికి నడిపించే కేంద్రాలుగా ఇవి నిలుస్తాయి.

## ఏయూ-అవంతి సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అవంతి ఫీడ్స్ సంస్థ సంయుక్తంగా సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్(సీఓఈ)ని ఏర్పాటు చేస్తోంది. ఏయూ మెరైన్ లివింగ్ రిసోర్సెస్ విభాగంలో దీనికోసం ప్రత్యేకంగా ఒక అంతస్తును అవంతి ఫీడ్స్ సంస్థ నిర్మించింది. అధునాతన పరికరాలతో వెట్‌ల్యాబ్‌ను సైతం నిర్మిస్తున్నారు. ఏయూలో ఇప్పటికే దాదాపు రూ.11కోట్ల వ్యయంతో అవంతి సీ ఫుడ్స్ సంస్థ ఎండీ ఇంద్రకుమార్ ప్రత్యేక చొరవతో సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్‌ను ఏర్పాటు చేశారు. రెండు సంస్థలకు ఉపయుక్తంగా, మత్స్య అనుబంధ రంగాలకు ఉపయుక్తంగా అవసరమైన నైపుణ్య శిక్షణ, పరిశోధన జరిపే కేంద్రంగా ఇది నిలుస్తుంది. త్వరలో మరో రూ.9కోట్లతో మరిన్ని వసతులు సమకరుస్తారు.

## రాంకీ ఎలిమెంట్

ప్రముఖ ఫార్మా పారిశ్రామిక దిగ్గజం విశాఖ ఫార్మ సంస్థతో ఏయూ సంయుక్తగా ఒక జాయింట్ వెంచర్ కంపెనీని స్థాపించింది. ఏయూలో సిరిపురం కూడాలిని ఆనుకొని ఫార్మ టెస్టింగ్, ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. దీని ఫార్మ దిగ్గజం రాంకీ సంస్థతో సంయుక్తంగా కలసి పనిచేయనుంది. మొత్తం దీని బడ్జెట్ రూ.40 కోట్లు కాగా ఇప్పటికే ఏయూ రూ.20కోట్లు పెట్టుబడి పెట్టింది. ఫార్మసీ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అవసరమైన పరిశోధనలు జరిపే కేంద్రంగా దీనిని తీర్చి దిద్దుతున్నారు.

## ఆర్ఐఎన్ఎల్‌తో బయో అర్బర్

విశాఖ స్టీల్ ప్లాంట్ సహకారంతో ఏయూ హ్యూమన్ జెనెటిక్స్ విభాగంలో మెడికల్ జెనిటిక్స్ రీసెర్చ్ ల్యాబ్‌ను ఏర్పాట చేశారు. దీనికి ఆర్ఐఎన్ఎల్ రూ.కోటి సహాకారం అందించింది. ఏయూ రూ.30లక్షలను దీనిలో వెచ్చించింది. మాన ఆరోగ్య పరిరక్షణకు ఉపకరించే అంశాలపై ఇక్కడ పరిశోధనలు జరుపుతున్నారు.

## లైఫ్ సైన్స్‌లో పరిశోధనలకు
## చిరునామా టికాబ్స్-ఇ

ఏయూ పూర్వ విద్యార్థి రవికిరణ్ స్థాపించిన టికాబ్స్-ఇ సంస్థ ఏడాది క్రితం ఏయూలో తన ప్రస్తానాన్ని ప్రారంభించింది. ఏయూ జువాలజీ విభాగం వేదికగా జీవశాస్త్ర పరిశోధనలు, ఆవిష్కరణలకు ఇది సేవలు అందిస్తోంది. యువత ఆవిష్కర్తలుటా, ఎంటర్‌ప్యూనర్స్‌గా మలచడం దీని ప్రత్యేకత. విద్యార్థులు పేటెంట్‌లు సాధించే దిశగా నడిపిస్తూ పనిచేస్తోంది.

## నాస్కామ్ సీఓఈ

ఏయూ నాస్కామ్ సంయుక్తంగా దాదాపు రూ.27 కోట్ల బడ్జెట్‌తో సెంటర్ ఆప్ ఎక్సలెన్స్ ఇప్పటికే ప్రారంభమైన తన సేవలను అందిస్తోంది. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహణ జరుగుతోంది. దీనిలో 33కి పైగా స్టార్టప్ సంస్థలు తమ సేవలను అందిస్తూ గ్రోత్‌స్టేజ్‌కు చేరుకోవడం విశేషం. ఆర్టఫీషియల్ ఇంటిలిజెన్స్, ఎం.ఐ రంగాలలో ఇది పనిచేస్తోంది.

## ఉద్యోగాల వేదిక డిజిఫాక్

ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి అమల్ రాజ్ తాను చదువుకున్న వర్సిటీకి తిరిగి సేవల చేయాలనే భావనతో ఏయూ సహకారంతో డిజిఫాక్ సంస్థను ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రారంభించారు. తన సొంత నిధుల నుంచి రూ.3 కోట్లఉ ఖర్చు చేసి లో కోడ్ టెక్నాలజీలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఇంజినీరింగ్ పట్ట భద్రులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అవసరమైన స్వల్పకాలిక శిక్షణ అందించి లక్షల రూపాయల వార్షిక వేతనాలతో ఉద్యోగాలు కల్పిస్తున్నారు.

## జియో ఇంజినీరింగ్ సీఓఈ

జియో ఇంజినీరింగ్ విభాగం సింగపూర్‌కు చెందిన సంస్థతో కలసి సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్‌ను ఏర్పాటు చేస్తోంది. సింగపూర్‌కు చెదిన సంస్థతో దాదాపు రూ.2కోట్ల వ్యయంతో ఇది ఏర్పాటు అవుతోంది. ఏయూ తరపున రూ.40లక్షలు ఖర్చుచేస్తున్నారు. ఇప్పటికే విభాగం పలు అంతర్జాతీయ ప్రాజెక్టును సైతం సమర్ధవంతంగా నిర్వహిచే తమ సత్తాను అంతార్జతీయ స్థాయిలో చాటింది.

## ఎస్‌టిపిఐ సెంటర్

స్టార్టప్ టెక్నాలజీ పార్క్ ఫర్ ఇండియా ఏయూలో ప్రతిష్టాత్మకంగా ఇంక్యుబేషన్, స్టార్టప్ ఎకో సిస్టం అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చింది. దారుపు రూ.67.5 కోట్లకు పైగా పెట్టుబడి సిద్ధమవగా తొలిదశలో త్వరలో రూ.19.5కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో ప్రారంభించడానికి సిద్ధమవుతోంది.

## ఆ-హబ్

ఆంధ్రవిశ్వవిద్యాలయం దశ-దిశను మార్చే విధంగా ఆ-హబ& ఏర్పాటు అవుతోంది. మొత్తం రూ.30కోట్ల బడ్జెట్‌తో ఇది ఏర్పాటు కానుంది. ఇప్పటికే రూసాలో భాగంగా రూ.10కోట్లు దీనికి వెచ్చించారు. దీనిలో ఇప్పటికే 72 సంస్థలు తమ సేవలను ప్రారంభించాయి. వచ్చే నెలలో దీనిని ప్రారంభోత్సవం చేసే అవకాశాలు ఉన్నాయి. పూర్తిగా ఆపరేషనల్‌గా ఉండే విధంగా దీనిని సిద్ధం చేయడం విశేషం. ఏయూలో అన్ని స్టార్టప్, ఇంక్యుబేషన్ కేంద్రాలకు ఇది మాతృకగా నిలుస్తోంది.

## సెయింట్ లూక్స్ ఆడియో ఇంజనీరింగ్

అత్యధిక వేతనాలతో ఉపాధిని కల్పించే ఆడియో ఇంజనీరింగ్ సంబంధత కోర్సును అందించే కేంద్రంగా ఏయూ - లూక్స్ కేంద్రం ఏర్పాటు అవుతోంది. ఆర్ట్స్ కళాశాల పరిధివలో ప్రత్యేకంగా రూ.5 కోట్లతో డాల్బీ అట్మాస్ రికార్డింగ్ స్టూడియో ఇతర సాంకేతికతలతో ఆడియో రికార్డింగ్ స్టూడియో నిర్మాణం జరుపుకుంటోంది.

తరువాయి 7లో

# ఏయూతో గరుడ లైటిక్స్ ఎంఓయూ




మొదటి పేజీ తరువాయి

మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించే దిశగా వివిధ పరిశ్రమలతో కలసి పనిచేస్తున్నామన్నారు. విద్యార్థులు నిరంతర అభ్యాసకులుగా నిలవాలని సూచించారు. భవిష్యత్తులో డ్రోన్స్ వినియోగం గణనీయంగా పెరుగుతుందని, పర్యవేక్షణ, నిర్వహణ, సర్వే, ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేయడం వంటి అంశాలలో డ్రోన్స్ వినియోగిస్తారన్నారు. డ్రోన్‌లో శిక్షణ, సమాచార విశ్లేషణ జరిపే జిఐఎస్ రంగాలలో పనిచేస్తున్న రెండు సంస్థలతో వరుసగా అవగాహన ఒప్పందాలు చేసుకోవడం జరిగిందన్నారు. ఇటువంటి నూతన సాంకేతిక అంశాలను విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. భవిష్యత్తులో ఏయూ జరిపే ఎంఓయూలు అన్నీ విద్యార్థుల సమక్షంలో నిర్వహిస్తామన్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేవిధంగా సిలబస్‌లో మార్పులను చేస్తున్నామన్నారు. విభాగాధిపతి ఆచార్య వజీర్ మహ్మద్ మాట్లాడుతూ జిఐఎస్ రంగంలో ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతున్నాయన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో జియో ఇంజనీరింగ్ విభాగాన్ని అభివృద్ధి చేస్తున్న విధానం వివరించారు. కార్యక్రమంలో గరుడలైటిక్స్ సంస్థ నిర్వాహకులు డాక్టర్ వి.ఎస్.ఎస్ కిరణ్, రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆంధ్రవిశ్వవిద్యాలయంల కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్‌లో జియో ఇన్ఫర్మేటిక్స్ లో మూడవ సంవత్సరం చదువుతున్నాను. ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.డి.డి.ప్రసాదరెడ్డి గారు ఏయూ గరుడ లైటిక్స్ తో ఎంఓయు కుదుర్చుకున్న నేపథ్యంలో మాకు చాలా సంతోషం కల్గింది. ప్రముఖ సంస్థలతో అనుసందానం కావడం వలన మాకు నైపుణ్యం పై శిక్షణ కల్గుతుంది. ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించే దిశగా పనిచేయడం జరుగడం వలన ఉపాధి అవకాశాలు ఎక్కువగా కల్గుతాయి. జిఎస్ఐ డ్రోన్ టెక్నాలజి ఎంతో ఉపయోగపడుతుంది. అవుతుంది. ఈ ఎంఓయు వలన మంచి మంచి ప్రాజెక్టులు చేసే అవకాశం కల్గుతుంది. అలాగే ప్రాజెక్టులలో నైపుణ్యం కల్గిన సిబ్బంది మాకు అందుబాటులో ఉంటారు.

వై. హేమంత్, జియోఇన్ఫర్మేటిక్స్ ఇంజనీరింగ్



ంధ్రవిశ్వవిద్యాలయంల కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్‌లో జియో ఇన్ఫర్మేటిక్స్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్నాను. ఆంధ్రవిశ్వవిద్యాలయం గరుడా లైటిక్స్ తో ఎంఓయూ చేసుకోడవం మాకు ఎంతో సంతోషంగా ఉంది. ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.డి.జి. ప్రసాదరెడ్డి వారికి, మా విభాగం హెడ్ ఆచార్య వజీర్ వారికి ధన్యవాదాలు. మాకు మంచి మంచి ప్రాజెక్టులు చేసుకునేందుకు ఈ ఎంఓయూ ఎంతో ఉపయోగపడుతుంది. మాకు నైపుణ్యం పెంపొందించే దిశగా గరుడా లైటిక్స్ ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాం. ప్రాజెక్టులతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానం కల్గుతుంది. నేపుణ్యం సేరింగ్ కల్గుతుంది. ఆంధ్రవిశ్వవిద్యాలయం తో ఎంఓయూ చేసుకోవడం మంచి పరిణామం.

డి. లహరి, జియో ఇన్ఫర్వేటిక్స్ ఇంజనీరింగ్,



ఆంధ్రవిశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ జియో ఇన్ఫర్వెటిక్స్ ఇంజనీరింగ్ లో నాల్గ వ సంవత్సరం విద్యాభ్యాసం చేస్తున్నాను. గరుడా లైటిక్స్ తో ఆంధ్రవిశ్వవిద్యాలయం పరస్పర అవగాహన ఒప్పందం చేసుకోవడం వలన విద్యార్థులకు ఎంతో ఉపయోగం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వారికి అభినందనలు, గరుడా లైటిక్స్ తో ఎంఓయూ చేసుకోవడం మాకోర్సుకు చాలా ఉపయోగం, డ్రోన్ టెక్నాలజి కూడా చాలా అవసం వీటిలో నైపుణ్యం పెంపోం దించేందుకు ఉపయోగపుడుతుంది. స్టార్టప్స్ పై దృష్టి పెట్టాలని వీసీ గారు సూచించారు. ఈ నేపథ్యంలో తామంత స్వయంగా కృషి చేసి స్టార్టప్స్ ఏర్పాటు చేసుకునే దిశంగా కృషి చేస్తాం. వైస్‌ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి గారు చాలా విషయాలు ఈ ఎంఓయూలో తెలియజేసారు.

-ఎం. శరణ్య, జియో ఇంజనీరింగ్, ఏయూ

# నలుదిశలా నవ్యకాంతి... ఏయూ ఖ్యాతి విశ్వ వ్యాప్తి..!




6వ పేజీ తరువాయి

## అంతర్జాతీయ ఎంబీఏకు చిరునామా ఏయూ సిబ్

అంతర్జాతీయ ప్రమాణాలతో మేనేజ్‌మెంట్ విద్యను అందించే వేదికగా ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ నిలుస్తోంది. ఐఐఎం విశాఖపట్నంతో సమన్వయం చేస్తూ ఈ కోర్సును నిర్వహిస్తున్నారు. దీనిలో 50 శాతం మంది విదేశీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడం దీని ప్రత్యేకత

## ఫుడ్ టెస్టింగ్ ఇంక్యుబేషన్

భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఫుడ్ టెస్టింగ్, ఇంక్యుబేషన్ కేంద్రాన్ని ఏయూలో ఏర్పాట చేస్తున్నారు. ఏపీ ఫుడ్ సొసైటీ రూ.5కోట్లను ఇప్పటికే దీనికి మంజూరు చేసింది. రూ.2.5 కోట్లతో ఇంక్యుబేషన్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నారు. డిఫెన్స్ ఫుడ్ రీసెర్చ్ లేబొరేటరీ(డిఎఫ్ఆర్ఎల్)తో ఫుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాలలో కలసి పనిచేస్తారు. దీనికోసం ప్రత్యేకంగా ఐదేళ్ల ఫుడ్ సైన్స్ కోర్సును ప్రారంభించారు.

## స్టార్టప్‌లు రావడం లక్ష్యం

విశ్వవిద్యాలయం నుండి వందలాది స్టార్టప్‌లు రావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాము. అమెరికాలో సిలికాన్ వాలీ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. దీని స్థాపనకు పొరుగునే ఉన్న విశ్వ విద్యాలయం విద్యార్థులే కారణమయ్యారు. అదే తరహాలో ఏయూ విద్యార్థులను ఆవిష్కర్తలుగా నిలుపుతూ విశాఖ కేంద్రంగా పారిశ్రామిక, ఆర్థిక వ్యవస్థ నిర్మాణం జరగాలని కోరుకుంటున్నాము. ఈ దిశగా యువతను నడిపించడానికి విభిన్న కళాశాలలను అనుబంధంగా వ్యవస్థలను ఇంక్యుబేషన్, స్టార్టప్ కేంద్రాలను నెలకొల్పుతున్నాం. రానున్న కాలంలో ఇవన్నీ ఏయూకు కూడా ఆర్థికంగా తోడ్పాటును అందించి, స్వయం సంవృద్ధిగా నిలిచే దిశగా నిలిపే కుంద్రాలుగా నిలుస్తాయి.

## ఆదివాసీ టు ఆదినాగరిక్ పుస్తకం ఆవిష్కరణ



ఏయూ న్యూస్, డిసెంబర్ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై రచించిన "ఆదివాసీ టు ఆదినాగరిక్" అనే కవితా సంకలనాన్ని డిసెంబర్ 6న మేయర్ గొలగాని హరివెంకట కుమారి ఆవిష్కరించారు. రచయిత ఏయూ సాఫ్ట్ స్కిల్ శిక్షణకుడు డాక్టర్ చల్లా కృష్ణవీర్ రచించిన ఈ కవితా సంపూటిలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవిత ప్రయాణంలో సమాజంలో అణగారిన మహిళలకు స్ఫూర్తి దాయకమని మేయర్ పేర్కొన్నారు. కవితా సంపుటిని వెలువరించిన డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలవాలని అభినందించారు. డాక్టర్ కృష్ణవీర్ మాట్లాడుతూ గిరిజనుల అభ్యఉన్నతికి రాష్ట్రపతి చేస్తున్న కృషి ప్రశంసనీయమని, ఆమె జాతికే గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉచిత న్యాయసేవా సమన్వయకర్త పి.రాజేశ్వరి పాల్గొన్నారు.

## ఏయూ అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలు ముగింపు

ఏయూ అంతర్ కళాశాలల మహిళా వాలీబాల్ పోటీలు ఏయూలో ముగిసాయి. ఈ పోటీలలో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలకు చెందిన డిగ్రీ విద్యార్థినులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ జి మధు కుమార్ గారు విద్యార్థినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎస్.కె చక్రవర్తి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ శ్రీకాంత్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి దీపక్ చౌదరి వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ వై శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ యు గంగా భవాని విద్యార్థినులను అభినందించారు.



## ముగిసిన ఏయూ అంతర్ కళాశాలల పరుషుల, మహిళల అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు



ఏయూ న్యూస్, డిసెంబర్ : ఏయూ అంతర్ కళాశాలల పురుషుల మరియు మహిళల అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలు ఏయూలో ముగిసాయి. ఈ పోటీలలో మహిళల విభాగంలో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలకు చెందిన డిగ్రీ విద్యార్థినులు 100మీటర్స్ హర్డిల్స్, 800మీ, 1500మీ,4×400మీ,విభాగంలో బంగారు పతకాలను, 800మీ రజత పతకాలను సాధించి ఓవర్ఆల్ ఛాంపియన్ షిప్ రన్నరప్ గా నిలిచారు. పురుషుల విభాగంలో 100మీ,4×100 రిలే లో రజత పతకాలను, 100మీ,200మీ, 800మీ,జావలిన్ విభాగంలో,కాంస్య పతకాలను సాధించారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ జి మధు కుమార్ గారు విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె సోమేశ్వర రెడ్డి,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎస్.కె చక్రవర్తి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ శ్రీకాంత్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి దీపక్ చౌదరి, అథ్లెటిక్ కోచ్ కె కృష్ణమూర్తి, వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ వై శ్రీనివాసరావు విద్యార్థులను అభినందించారు.

ఏయూ లుక్స్



# ఆంధ్రవిశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ 1972 పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## పూర్వ విద్యార్థులను సత్కరించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

## వర్శిటీ అభివృద్ధి చేస్తున్న విధానపట్ల ప్రశంసలు







ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మెకానికల్ ఇంజనీరింగ్ 1972 వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు వర్శిటి అభివృద్ధి చేస్తున్న విధానం ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని ప్రశంసలు కురిపించారు. రెండేళ్లలో వర్సిటి అకాడమిక్ పరంగాను, విద్యార్థులకు ప్లేస్ మెంట్స్ తోపాటు స్టార్టప్స్ లో ప్రతిభ, వర్సిటి లో విద్యార్థులకు సరిపడా హాస్టల్ వసతి కల్పించేందుకు అదునాతనమైన భవన నిర్మాణాలు, వర్సిటి పర్యావరణ పరంగా గ్రీనరీ, ప్లాస్టిక్ నిషేధం, వర్షపు నీరు ఆదాచేసి భూగర్భజలాలు పెంపోందించేందుకు కృషి, వివిధ ప్రముఖ సంస్థలతో పరస్పరఅవాగాహన ఒప్పందాలు, భూములు కబ్జాయిన భూములు ఏయూకి రప్పించే విధంగా స్వాదీనం, నిరుపయోగంగా ఉన్న స్థలలాను ఏయూకు అందుబాటులోకి తీసుకు రావడం, నూతన కోర్సులు ఏర్పాటు, విద్యార్థులకుకోవిడ్ లో ఆన్ లైన్ తరగతులు ద్వారా సిలబస్ పూర్తి చేసి సకాలంలో పరీక్షలు నిర్వహించి సర్టిఫికేట్లు అందించిన ఘనత దేశంలో ఎక్కడా లేదని పూర్వ విద్యార్థులు వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని అభినందనలు తెలిపారు. వర్శిటిలో విద్యార్థులకు క్రమశిక్షణ కల్గిన విద్య బోధించే విధంగా వైస్ ఛాన్సలర్ కృషి ఎనలేనిదని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేసపెట్టిన నాడు - నేడు లో హాస్టల్స్ భవనాలు లక్షలాది రూపాయలతో రిన్నోవేషన్ చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవడం ప్రశంసనీయమని పూర్వవిద్యార్థులు అందరూ వరసగా పూలగుచ్చాలు ఇంచి అభినందనలు తెలిపారు. ఈ ప్రగతి తమను ఆకట్టుకుందని ఏయూ పూర్వ విద్యార్థులు ఇంజనీర్ ఆదినారయణ గుప్తా, విరారెడ్డి, ఇంజనీర్ నాగేశ్వరరావు తదితరులు పేర్కోన్నారు.







# "ఫిల్లర్ రీన్‌ఫోర్స్డ్ పాలిమర్ నానోకాంపొజిట్స్-ఇట్స్ క్యారెక్టరైజేషన్ అండ్ అప్లికేషన్స్"

## పుస్తకం విడుదల చేసిన ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



ఏయూ న్యూస్, డిసెంబర్ : వాల్‌నట్ పబ్లిషర్స్ ప్రచురించిన "ఫిల్లర్ రీన్‌ఫోర్స్డ్ పాలిమర్ నానోకాంపొజిట్స్-ఇట్స్ క్యారెక్టరైజేషన్ అండ్ అప్లికేషన్స్" అనే పుస్తకాన్ని 05/12/2022న వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి విడుదల చేసారు. ఈ పుస్తకాన్ని ప్రొఫెసర్ వి.వి.ఎస్. ప్రసాద్, మెరైన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్. పి. సూర్య నాగేంద్ర మరియు డాక్టర్ ఎస్ శ్రీ కిరణ్‌కు తొలి కాపీ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బయో డిగ్రేడబుల్ మెటీరియల్స్ కోసం ఒక పరిష్కారంగా భావిస్తున్న పాలిమర్ నానో కాంపోజిట్‌ల అప్లికేషన్‌లను ఈ పుస్తకంలో పొందు పరిచారన్నారు. ఈ రోజుల్లో పర్యావరణ అనుకూల పదార్థాలను నిరంతరం ఉపయోగించడం వల్ల, పాలిమర్ నానోకంపొజిట్‌ల ప్రజాదరణకు ఇది అత్యవసరం. ఈ పుస్తకం సహజ ఫైబర్ నానో పౌడర్‌ల రీన్‌ఫోర్స్డ్ పాలిమర్ మిశ్రమాల ప్రయోగాత్మక ఫలితాలతో వ్యవహరిస్తుంది. సింథసిస్ టెక్నిక్‌లతో పాటు ఉపయోగించాల్సిన వివిధ క్యారెక్టరైజేషన్ టెక్నిక్‌లు కూడా చాలా స్పష్టంగా వివరించబడ్డాయి. ఈ పుస్తకాన్ని పరిశోధకులు, టెక్నో క్రాట్‌లు, విద్యావేత్తలు మరియు మిశ్రమ పదార్థాల రంగంలో పారిశ్రామికవేత్తలు సూచనగా ఉపయోగించవచ్చు. ఈ పుస్తకం బయో డిగ్రేడబుల్ అయిన నానో కాంపోజిట్‌లపై పరిశోధన చేసే విద్యార్థులకు కూడా సహాయపడుతుందని పేర్కొన్నారు.

# ఏయూతో ఎయిర్ ఫోర్స్ డిఫెన్స్ స్ట్రాటజిక్ స్టడీస్ రీసెర్చ్‌పై ఒప్పందం



ఏయూ న్యూస్, డిసెంబర్ : వైమానిక దళానికి చెందిన సీనియర్ అధికారి ఎయిర్ సీఎండీ వీఎం రెడ్డి, సదరన్ ఎయిర్ కమాండ్ హెచ్‌క్యూ త్రివేంద్రం నుండి ఆంధ్రా యూనివర్శిటీ క్యాంపస్‌కు విచ్చేశారు. గౌరవనీయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్, అనుబంధ ప్రొఫెసర్, సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్, ఏయూ ఎయిర్ హెచ్‌క్యూ, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు ఎ.యు.తో కుదుర్చుకున్న అనేక ఎంఓయుల ద్వారా అనేక ఉన్నత విద్యా కోర్సులను అభ్యసిస్తున్నారని ఎయిర్ సిఎమ్‌డి వీఎం రెడ్డి తెలిపారు. ఈ ఏడాది 33 మంది ఎయిర్ ఫోర్స్ అధికారులు పీహెచ్‌డీ చేస్తున్నారని, వచ్చే విద్యా సంవత్సరానికి యూనివర్సిటీ క్యాంపస్‌లో మరో 30 మంది అధికారుల పేర్లు ఆంధ్రా యూనివర్సిటీలో రీసెర్చ్ స్టడీస్ కోసం షార్ట్ లిస్ట్ చేశామని పేర్కొన్నారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఆంధ్రా యూనివర్సిటీలో పరిశోధన అధ్యయనాలు చేసేందుకు పలువురు వైమానిక దళ అధికారులు ఆసక్తి చూపడం భారత వైమానిక దళానికి గర్వకారణమని ఆయన అన్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ, సాయుధ దళాల నుండి పండితులు. ఎయిర్ సిఎండి వి ఎం రెడ్డి, విసి, రిజిస్ట్రార్, సిడిఎస్ అనుబంధ ప్రొఫెసర్, ఎయుని ఆహ్వానించారు. వారి సీఎన్‌ఎస్‌తో సమావేశం కోసం సదరన్ ఎయిర్ కమాండ్ హెడ్ క్వార్టర్ తివేంద్రం సందర్శించడానికి. అతను ఏయూ వైస్-ఛాన్సలర్ ద్వారా సౌకర్యాలు కల్పించారు. పి.వి.జి.డి. ప్రసాద్ రెడ, వైస్-ఛాన్సలర్ అతనికి రక్షణ మంత్రిత్వ శాఖ మేకింగ్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ మిషన్ ప్రకారం ఉన్నత పరిశోధన అధ్యయనాలు, సాంకేతిక పరిశోధన ప్రోగ్రామ్ కోసం వైమానిక దళంతో అన్ని రకాల అనుబంధానికి హామీ ఇచ్చారు.

# ప్రతి విద్యార్థి ఏయూకు మరింత మంచి పేరు తీసుకురావాలి




ప్రతి విద్యార్థి ఏయూకు మంచి పేరు తేవాలి
ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

ఏయూ న్యూస్, డిసెంబర్ : ప్రతి విద్యార్థి ఆంధ్ర విశ్వవిద్యాలయానికి మరింత మంచి పేరు తీసుకు రావాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. డిసెంబర్ 5న కామర్స్ అండ్ మేనేజి మెంట్ విభాగంలో మొదటి సంవత్సరంలో జాయిన్ అయిన విద్యార్థులకు ఆహ్వాన సభ జరిగింది. కాన్వొకేషన్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఎంబీఏ విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత కాలంలో మేనేజిమెంట్ విద్యకు మంచి ఆదరణ ఉందని పేర్కొన్నారు. ఏయూలో కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగం చాలా కాలం నుంచి ఉందన్నారు. ఈ విభాగం నుంచి అనేక మంది విద్యార్థులు అనేక సంస్థలలో ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఏయూలో ఉన్న కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగానికి ప్రత్యేకమైన ట్రెడిషన్, కల్చర్ ఉన్నాయని ఇక్కడి విద్యను అభ్యయసించే విద్యార్థులు విద్యతో పాటు ఉన్న ఉన్నత విలువలను సైతం నేర్చుకోవడం జరుగుతుందన్నారు. రెక్టార్ ఆచార్య కె. సమత మాట్లాడుతూ విద్యార్థులు రెండు సంవత్సరాల కాలం అత్యంత ముఖ్యమైనవని, ఇది మీ జీవితాలకు ఒక మంచి పునాదిగా నిలిచే సమయం అన్నారు. విభాగాధిపతి ఆచార్య ఎ. నరసింగరావు మాట్లాడుతూ తమ విభాగంలో నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఒక సాంప్రదాయంగా పాటిస్తున్నాయన్నారు. ఈ విభాగం దేశం గర్వించదగ్గ అనేక మంది విద్యార్థులను ప్రపంచానికి అందించిందన్నారు. ఈ విషయం దేశం గర్వించదగ్గ విషయమన్నారు. పలు ప్రపంచ దేశాల్లో ఏయూలో చదివిని విద్యార్థులకు ప్రాధాన్యత ఉందన్నారు. ఎంతో మంది ఏయూలో ఎంబీఏ చదివిన విద్యార్థులు ప్రపంచంలోని పలు దేశాల్లో ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో విభాగపు ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏయూను సందర్శించిన జూపూడి ప్రభాకర్



ఏయూ న్యూస్, డిసెంబర్ : రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు, మాజీ ఎమ్మెల్సీ జూడి ప్రభాకర్ డిసెంబర్ 6న ఏయూని సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డితో మర్యాదపూర్వక బేటీ అయ్యారు. ఏయూ అంబేద్కర్ అధ్యయన కేంద్రం నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఛైర్‌ప్రొఫెసర్ డాక్టర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీఏ రీ యూనియన్ సమావేశం



ఏయూ న్యూస్, డిసెంబర్ :ఆంధ్రాయూనివర్శిటి డిసిఎంఎస్ భవనంలో సెంబరు 5వ తేదీన ఎంబిఏ క్లాస్ రీయూనియన్ సమావేశం జరిగింది. ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వీ కృష్ణమోహన్ సెమినార్‌ను ప్రారంభించగా, విభాగాధిపతి ప్రొఫెసర్ నరసింహారావు స్వాగతోపన్యాసం చేశారు. లండన్, దుబాయ్, సింగపూర్, ముంబై మరియు బెంగుళూరు నుండి ప్రముఖ వక్తలు (పైన జోడించిన వారి ప్రొఫైల్స్ వివరాలు) ఎంబీఏ విద్యార్థులను ప్రోత్సహించడానికి, వారి భవిష్యత్ కెరీర్ ప్రణాళికల గురించి వారికి మార్గనిర్దేశం చేసేందుకు పని భవిష్యత్తుపై చర్చలో పాల్గొన్నారు. డిజిటల్‌తో అనుసంధానించబడిన ఆధునిక ప్రపంచంలో తమ సంరక్షకులను ఎలా నిర్మించాలనే దానిపై అంతర్జాతీయ నిపుణుల నుండి మార్గదర్శకత్వం కోరారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి 81 మంది పూర్వ విద్యార్థులను విశ్వవిద్యాలయ విద్యా మరియు వృత్తిపరమైన కార్యకలా పాలలో చురుకుగా పాల్గొనడానికి ఆహ్వానించారు. పూర్వవిద్యార్థులు వైస్ ఛాన్సలర్‌కి అందించిన సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఆయన నాయకత్వంలో విశ్వవిద్యాలయం చేసిన విశిష్టమైన పనికి ప్రశంసలను తెలియజేసారు. పూర్వ విద్యార్థులు రిలయన్స్ లైఫ్ ఇన్సూరెన్స్ డాక్టర్ పి నందగోపాలక్స్ సిఇఒ, ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ మాజీ ఎండి, మిస్టర్ ఎంవివిఎస్ మూర్తి వంటి అనేక మంది సీనియర్ కార్పొరేట్ మరియు ప్రభుత్వ ఎగ్జిక్యూటివ్‌లను కలిగి ఉన్నారు, మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మాజీ డైరెక్టర్ జనరల్ ఎం.వి.వి.ఎస్ మూర్తి విద్యార్థులకు ప్లేస్‌మెంట్ మార్గదర్శకత్వంలో అన్ని సహాయాన్ని వాగ్దానం చేశారు.

# శ్రీనివాసరావుకు వీసీ ఘన సత్కారం

ఏయూ న్యూస్, డిసెంబర్ : మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డవలప్‌మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ రీజనల్ డైరెక్టర్(ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ) కె. శ్రీనివాసరావు ఏయూను సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డితో మర్యాదపూర్వకంగా కలిశారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఏయూ అభివృద్ధిని రీజనల్ డైరెక్టర్ శ్రీనివాసరావుకు వివరించారు. అదే విధంగా కె. శ్రీనివాసరావును ఏయూ తరఫున దుశ్శాలువ, ఏయూ జ్ఞాపికను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆర్.డి.ఎస్.డి.ఇ ట్రైనింగ్ ఆఫీసర్ బి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## న్యూజిలాండ్ పవర్ లిఫ్టింగ్  పోటీల్లోడాక్టర్ ఎల్.బి.కాలేజి విద్యార్థుల ప్రతిభ




ఏయూ న్యూస్ డిసెంబర్, ఇటీవల 2022-23 అక్లాండ్, న్యూజిలాండ్ లో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా ముగిసాయి. ఈ పోటీలలో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను సాధించారు. ఎం బి ఎ మొదటి  సంవత్సరం చదువుతున్న బి. అనిల్ కుమార్ 83 కేజీల విభాగంలో డెడ్ లిఫ్ట్ లో బంగారు పతకాన్ని,  బెంచ్ ప్రెస్లో బంగారు పతకాన్ని, స్క్వాడ్లో బంగారు పతకాన్ని, ఓవరాల్ ఛాంపియన్షిప్ గా కూడా బంగారుపతకాన్ని కైవసం చేసుకున్నారు.అలాగే బి ఎ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎం దుర్గాప్రసాద్ 93 కేజీల విభాగంలో బంగారు పతకాన్ని ,బెంజ్ ప్రెస్లో బంగారు పతకాన్ని ,స్క్వాడ్ లో బంగారు పతకాన్ని మరియు ఓవరాల్ ఛాంపియన్షిప్ గా బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి మధు కుమార్ గారు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అజిత్ ,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సోమేశ్వర్ రెడ్డి,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఎస్ కె చక్రవర్తి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ శ్రీకాంత్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి దీపక్ చౌదరి, వ్యాయమ విభాగాధిపతి డాక్టర్ వై శ్రీనివాసరావు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.ఆర్.ఎస్ లక్ష్మణ రెడ్డి విద్యార్థులను అభినందించారు.

## బాక్సింగ్ క్రీడాకారులకు అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్ అభినందనలు



ఏయూ న్యూస్, డిసెంబర్ : ఆంధ్రా యూనివర్సిటీ వ్యాయామ విద్యా విభాగం బాక్సింగ్ రింగ్‌లో శనివారం అంతర్ కళాశాలల బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. పురుషుల విభాగంలో వివిధ కేటగిరీలకు జరిగిన పోటీల్లో విజేతలకు ఆంధ్రా యూనివర్సిటీ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ బహుమతులు అందజేశారు. డాక్టర్ ఎల్‌బి. కళాశాల వి.ఎస్. కృష్ణ కళాశాల, అవంతి కళాశాల, వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలల తదితర కళాశాలల  నుంచి హాజరైన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.  ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్  ఆచార్య ఎన్. విజయమోహన్, ద్రోణాచార్య అవాడర్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, కోచ్ నాగేశ్వరరావు, డాక్టర్ వైశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ పురుషుల అంతర కళాశాలల ఫుట్‌బాల్  విజేత ఎవిఎన్ కళాశాల

# మహిళల బాస్కెట్‌బాల్ విజేత డాక్టర్ బుల్లయ్య కళాశాల







ఏయూన్యూస్, డిసెంబర్ ఆంధ్ర విశ్వవిద్యాలయం,అంతరకళాశాలల ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఎ.వి.ఎన్. కళాశాల ప్రథమ స్థానంలో నిల్చింది. ఎవిఎన్ కళాశాలకు బుల్లయ్య కళాశాల కు జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఫస్ట్ హాఫ్‌లో ఎవిఎన్ కళాశాల గోల్ చేసింది. తర్వాత హాఫ్ టైంలో కూడా బుల్లయ్య కళాశాల గోల్ చేయలేకపోయింది.ఈ మ్యాచ్‌లో ఎవిఎన్ కళాశాల సింగిల్  గోల్ లీడింగ్ తో ప్రథమ స్థానంలో నిల్చింది.  ద్వితీయ స్థానంలో బుల్లయ్య కళాశాల, తృతీయ స్థానంలో ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌నిల్చాయి. అనంతరం మంగళవారం మధ్యాహ్నం  ముఖ్యఅతిథిగా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ పాల్గోని ఎవిఎన్ కళాశాలకు బహుమతి ప్రధానం చేసారు.  ద్వితీయసానంలో నిల్చిన జట్టుకు ఏయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు, తృతీయ స్థానంలో నిల్చిజట్టుకు ఏయూ ఇసి మెంబర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, బహుమతులు అందజేశారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ అధ్యక్షత వహించగా ఎవిఎన్ కళాశాల ఇన్ చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య సింహాద్రినాయుడు, డాక్టర్ వాసుదేవరాజు,  ఏవిఎన్ కళాశాల పిడి గోపికృష్ణ, బుల్లయ్య కళాశాల వ్యాయామ విద్యావిభాగం హెడ్ డాక్టర్  వై. శ్రీనివాసరావు, ఐఎఎస్ఇ పిడి లక్ష్మణ్, డాక్టర్ లక్ష్మణ్ రెడ్డి, ఫుట్ బాల్ కోచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గోన్నారు. మహిళల అంతరకళాశాలల బాస్కెట్ బాల్ పోటీలు సెంట్ జోసెప్ కాలేజ్ ఆఫ్ ఉమెన్ లో జరిగాయి. బాస్కెట్‌బాల్ విజేత  డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల నిల్చింది. ద్వితీయ స్థానంలో ఎవిఎన్ కళాశాల, తృతీయ స్థానంలో విశాఖ గవర్నమెంట్ మహిళా కళాశాల నిల్చింది.  ఈసందర్భంగా ఏయూ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ ముఖ్యఅతిథిగా పాల్గోని విజేతలకు బహుమతి ప్రధానం చేసారు.  ఈకార్యక్రమంలో సెంచ్ జోసెప్ కాలేజ్ ఆఫ్ ఉమెన్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సైజీ, పిడి డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ వి. సంద్యారాణి, డాక్టర్ కిరణ్మయి, ఎవిఎన్ కాళాశాల పిడి గోపికృష్ణ,డాక్టర్ ఎల్ బికళాశాల పిడి డాక్టర్ లక్షణరెడ్డి, ఐఐపిఇ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పిడి దుర్గాభవాణి, పాల్గోన్నారు.
















Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422